## ఇద్దరు ఎమ్మెల్యేలపై పోలీస్ కేసు నమోదు ...

న్యూఢిల్లీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు నేతలు చిక్కుల్లో పడుతున్నారు. తాజాగా ఇద్దరు ఎమ్మెల్యేలపై పోలీస్ కేసు నమోదు అయింది.ఎన్నికల ప్రచారంలో ఆప్ ఎమ్మెల్యే దినేష్ మోహానియా ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. సదరు మహిళకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో ఆప్ నేతపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు పేర్కొన్నారు.అయితే, ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే దినేష్ మోహానియా ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆప్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ క్రమంలో ర్యాలీలో ఓ మహిళతో ఆయన అనుచితంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను చూస్తూ సైగలు చేశారు. ఆ తర్వాత ఆమెకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడంతో.. ఎమ్మెల్యే తీరుపై ఆ?గ్రహం వ్యక్తం చేసిన బాధిత మహిళ.. తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది.ఇక, ఎన్నికల ర్యాలీలో దినేష్ మోహానియా ఇచ్చిన ఫ్లయింగ్ కిస్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో, ఆయనపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :296 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 06-02-2025 | పేజీలు:4 వెల: 2.00


## మంత్రి లోకేష్- ప్రశాంత్ కిషోర్ భేటీ.. టార్గెట్ బీఆర్ఎస్!



హైదరాబాద్, రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. రాజకీయాలు ఎప్పుడు ఏ విధంగా టర్న్ అవుతాయో ఎవరికీ తెలీదు. లేటెస్ట్‌గా జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్- మంత్రి నారా లోకేష్ మధ్య సమావేశం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ ఇరువురు ఎందుకు భేటీ అయ్యారు? తెలంగాణ వైపు టీడీపీ ఫోకస్ చేసిందా? అదే జరిగితే బీఆర్ఎస్ పనైపోయినట్టేనా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.మంగళవారం ఢిల్లీ వెళ్లిన మంత్రి నారా లోకేష్- రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య దాదాపు గంటకు పైగానే సమావేశం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగున్నరేళ్ల వరకు ఎన్నికలు లేవు. వీరి సమావేశానికి దారి తీసిన కారణలేంటి? తెలంగాణపై టీడీపీ ఫోకస్ చేసిందా? అవుననే సంకేతాలు టీడీపీ నుంచి బలంగా వినిపిస్తున్నాయి.ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి నివాసం జన్‌పథ్ - 1కు రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వచ్చారు. అక్కడ మంత్రి నారా లోకేష్‌తో దాదాపు గంటకుపైగానే చర్చలు జరిపారు. దీనికి సంబంధించి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. తొలుత ఏపీలో రాజకీయాల గురించి ఇరువురు నేతలు చర్చించారు.కూటమి సర్కార్ ఏర్పడిన ఆరునెలల్లో ప్రభుత్వం పని తీరు, అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారట మంత్రి లోకేష్. ఉగాదికి కొన్ని పథకాలు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. అలాగే వైసీపీ గురించి అడిగి తెలుసుకున్నారని సమాచారం.ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ నుంచి అందుతున్న సమాచారం మేరకు.. తెలంగాణలో టీడీపీ బలోపేతంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగినట్టు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. తెలంగాణలో టీడీపీ బలోపేతంపై ప్రశాంత్ కిషోర్ ఇప్పటికే పలు సూచనలు చేశారన్నది దాని సారాంశం. అదే జరిగితే బీఆర్ఎస్‌కు మరిన్ని కష్టాలు తప్పవన్నమాట. ఇప్పటికే చాలామంది నేతలు వలసపోయారు. రేపో మాపో వెళ్లేందుకు మరికొందరు సిద్దమవుతున్నారు.తెలంగాణలో టీడీపీ ఏ విధంగా ముందుకెళ్లాలి? బీఆర్ఎస్‌లో సగానికిపైగా ఉన్న నేతలు టీడీపీకి చెందినవారే ఉన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు వ్యూహకర్తగా వ్యవహరించాలని పీకె భావించారు. హైదరాబాద్ వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు చేయించారు. సర్వే రిపోర్టు ప్రకారం కీలక సూచనలు సైతం చేశారు. అందుకు సంబంధించి డేటా సైతం పీకె దగ్గర ఉంది.కేసీఆర్‌తోపాటు మరికొందరు నేతలు ప్రశాంత్ కిషోర్ ఆలోచనను ససేమిరా అంగీకరించలేదు. దీంతో ఆయన హైదరాబాద్‌కు రావడం మానేశారు. కొద్దిరోజులు వెనక్కి వెళ్తే.. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే రాజకీయ పార్టీలు నిమగ్నమయ్యాయి. తెలంగాణలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ-టీడీపీ-జనసేన పోటీ చేసే అవకాశముందని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఆ విషయం ఎంతవరకు వచ్చిందో తెలీదు కానీ, తెర వెనుక టీడీపీతోపాటు బీజేపీ జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక డిలే అవుతుందని అంటున్నారు. మూడు పార్టీలకు ఆమోదమైన నాయకుడ్ని నియమించాలన్నది బీజేపీ ఆలోచనగా కొందరు చెబుతున్నారు.

## తెలంగాణలో ఆ పది సీట్లకు బైపోల్ రాబోతుందా?



హైదరాబాద్,పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి చేర్చుకోవద్దని క్యాడర్ నుంచి కారు పార్టీ అధిష్టానంపై ప్రెజర్ ఉందంట.ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ క్లైమాక్స్‌కు చేరుతోంది. సుప్రీం ఆర్డర్స్..జంపింగ్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రటరీ నోటీసులు..అంతా చకచకా జరిగిపోతోంది. సిచ్యువేషన్‌ను గమిస్తున్న..గులాబీ పార్టీ..కాంగ్రెస్ గూటికి చేరిన పది మంది బీఆర్ఎస్ శాసనసభ్యులపై వేటు పడటం ఖాయమన్న నమ్మకంతో ఉంది.అంతేకాదు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సుప్రీంలో విచారణ..తెల్లారే ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు..ఈ ఎపిసోడ్ అంతా చూస్తుంటే.. ఉపఎన్నికలు అనివార్యమన్న టాక్ వినిపిస్తోంది. పరిస్థితులు కూడా అలాగే కనిపిస్తున్నాయి. ఈ నెల 10న సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో మరింత క్లారిటీ రానుంది.బీఆర్ఎస్‌కు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు వచ్చాయి. అందులో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన పది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. మొదట దానం నాగేందర్ ఆ తర్వాత..వరుస పెట్టి మరో 9 మంది కూడా కండువా మార్చేశారు. దానం నాగేందర్ అయితే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ బీఫామ్ మీద పోటీ చేసి ఓడిపోయారు.బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేటు కోసం న్యాయపోరాటం చేస్తూ వస్తున్న గులాబీ పార్టీ..చివరకు సుప్రీంకోర్టు మెట్లు కూడా ఎక్కింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది అత్యున్నత న్యాయస్థానం. ఈ నెల పదో తేదీ వరకు సమాధానం చెప్పాలని స్పీకర్‌ను కోరింది.

ఎమ్మెల్యేలకు నోటీసులు

తెల్లారే అసెంబ్లీ సెక్రటరీ నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు అందాయి. వాళ్లు వివరణ ఇచ్చిన తర్వాత స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఉత్కంఠగా మారింది. మరోవైపు కేరళ హైకోర్టు కూడా ఎమ్మెల్యే ఫిరాయింపులపై స్పందించింది. పార్టీ మారాలనుకునేవారు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించింది.ఈ నేపథ్యంలో తెలంగాణలో పది స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయా అన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. మరోవైపు గులాబీ బాస్ కేసీఆర్ ఈ మధ్యే కీలక వ్యాఖ్యలు చేశారు. కొడితే గట్టిగానే కొడతా అనడం వెనుక..ఉప ఎన్నికలు రాబోతున్నాయనే సంకేతం ఉందా అన్నది హాట్ టాపిక్ అవుతోంది.గులాబీ నేతలు అయితే పది స్థానాలకు ఉప ఎన్నికలు ఖాయమన్న భావనలో ఉన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే బైపోల్స్‌కు సిద్ధం కావాలని క్యాడర్, లీడర్లకు పిలుపునిచ్చారు. కేసీఆర్ కూడా ఉపఎన్నికలు ఖాయమని డిసైడ్ అయ్యారట. అందుకే త్వరలో ప్రజాక్షేత్రంలోకి రావాలని భావిస్తున్నట్లు టాక్. ఈ నెలాఖరులోగా బహిరంగ సభకు కూడా ప్లాన్ చేస్తున్నారు.ఇదే విషయాన్ని జహీరాబాద్ కార్యకర్తల భేటీలో చెప్పారు గులాబీ బాస్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్నికలు వస్తే ఫలితాలు తమకే అనుకూలమని అంచనా వేస్తున్న గులాబీ నేతలు..బైపోల్స్‌కు సై అంటున్నారు. గతంలో ఉప ఎన్నికల వచ్చినప్పుడు తాము గెలిచిన పరిస్థితులను గుర్తు చేస్తున్నారు.ఇక ప్రస్తుత పరిస్థితులు, నాలుగు స్కీమ్‌లపై ఉన్న గందరగోళ వాతావరణం పరిశీలిస్తే..కాంగ్రెస్ సర్కార్‌కు కష్టాలు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే 420 హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చాలని గులాబీ నేతలు నిలదీస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎక్స్‌లో నిర్వహించిన పోల్‌లో కూడా ఫాంహౌస్ పాలన కావాలని 70 శాతం మంది ఓటేశారు. అందుకే ఈ సమయంలో ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్త కష్టమేనంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.

ఇవన్నీ వరుస ఎపిసోడ్స్‌గా..

అయితే ఉపఎన్నికలు వస్తాయా రావా అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఓవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వాల్సి ఉంది. వాళ్ల వివరణ తర్వాత స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎమ్మెల్యేల వివరణ, స్పీకర్ నిర్ణయం..ఆ తర్వాత సుప్రీం తీర్పు ఇవన్నీ వరుస ఎపిసోడ్స్‌గా మారాయి. క్లైమాక్స్‌లో ఈ నెల 10న ఏదో ఒకటి క్లారిటీ వస్తుందన్న భావనలో బీఆర్ఎస్ ఉంది.ఇక వేటు తప్పదు..బైపోల్స్ వస్తాయన్న ప్రచారం నెలకొన్న వేళ..జంపింగ్ ఎమ్మెల్యేల దారెటు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హస్తం గూటికి చేరిన 10మందిలో ఎక్కువ మంది సంతృప్తిగా లేరన్న టాక్ ఉంది. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు అయితే ఓపెన్‌గానే తమ వాయిస్ వినిపిస్తున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైడ్రాను వ్యతిరేకిస్తున్నారు. అంతే కాదు తన ఇంట్లో కేసీఆర్ ఫోటో ఉంది..ఉంటే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కూడా కేసీఆర్ ఫోటో బరాబర్ పెట్టుకుంటానంటూ తేల్చి చెప్పారు.అయితే ఉప ఎన్నికలు వస్తాయన్న అంచనాతోనే ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు కేసీఆర్‌పై అభిమానం ఉందని చెప్పుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది. అయితే జంపింగ్ ఎమ్మెల్యే తిరిగి తెలంగాణ భవన్‌వైపు చూస్తే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా అనేది కూడా ఇంట్రెస్టింగ్‌గా మారింది.అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి చేర్చుకోవద్దని క్యాడర్ నుంచి కారు పార్టీ అధిష్టానంపై ప్రెజర్ ఉందంట. ఉప ఎన్నికలు వస్తే గెలిస్తే గెలుస్తాం.. ఓడితే ఓడుతాం..కానీ నమ్మక ద్రోహం చేసినవాళ్లను తిరిగి చేర్చుకోవద్దని క్యాడర్ పట్టుబడుతుందట. దీంతో జంపింగ్ ఎమ్మెల్యేల పరిస్థితి గమ్మత్తుగా తయారైందట. బైపోల్స్ వస్తే కాంగ్రెస్ పార్టీలో కూడా వాళ్లకు టికెట్ దక్కేలా లేదన్న చర్చ జరుగుతోంది. ఫిరాయింపులపై సుప్రీం తీర్పు తర్వాత తెలంగాణ రాజకీయం ఎటువైపు టర్న్ తీసుకుంటుందో చూడాలి మరి.

## గాజాను స్వాధీనం చేసుకుంటాం.. ట్రంప్ సంచలన ప్రకటన



వాషింగ్టన్: పాలస్తీనాలోని గాజాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. యుద్ధ క్షేత్రం గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నామని చెప్పారు. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తామని, ఆర్థికంగా అభివృద్ధి చేయడం ద్వారా అక్కడి ప్రజలకు పెద్దసంఖ్యలో ఉద్యోగాలు, ఇండ్లు కల్పించవచ్చని చెప్పారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూతో ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం నెతన్యాహూ సమక్షంలోనే ట్రంప్ ఈ ప్రకటన చేశారు.యుద్ధంతో దెబ్బతిన్న గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తే.. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు, ఇండ్లు కల్పించవచ్చు. భవిష్యత్‌లో మధ్యప్రాచ్యం పర్యటన సందర్భంగా గాజా, ఇజ్రాయెల్, సౌదీ అరేబియాను సందర్శిస్తానని చెప్పారు.ట్రంప్ ప్రకటనపై నెతన్యాహూ స్పందిస్తూ.. గాజాపై అమెరికా అధ్యక్షుడి ప్రకటన చరిత్రను మారుస్తుందన్నారు. అయితే హమాస్ మాత్రం దీనిని తీవ్రంగా ఖండించింది. ఆయన గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని హమాస్ నేత సమీఅబు జుహ్రీ అన్నారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు సృష్టించడానికే ఈ ప్రకటన చేశారని విమర్శించారు. తమ ప్రజలు దీనిని ఎట్టిపరిస్థితుల్లో ఆమోదించరని, వారి భూమి నుంచి వారిని తరలించడమే కాకుండా.. ఈ దురాక్రమణను అడ్డుకోవాల్సి ఉందని వెల్లడించారు.కాగా, గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని పాలస్తీనీయులను తాత్కాలికంగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలకు తరలించాలని గతంలో ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అయితే దీనిని అరబ్ దేశాలు తిరస్కరించాయి. ఇటువంటి ఆలోచనలు ఈ ప్రాంతంలో సుస్థిరతకు ముప్పు తెస్తాయని, ఘర్షణ మరింత విస్తరించే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రశాంతంగా జీవించే అవకాశాలు ఉండవని ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ దేశాలు వెల్లడించారు. మధ్య ప్రాచ్యంలో శాంతిని నెలకొల్పేందుకు ట్రంప్ అడ్మినిస్ట్రేషన్‌తో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు.

## ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూత



న్యూఢిల్లీ: బిలియనీర్, ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూశారు. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తుదిశ్వాస విడిచారని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఆగాఖాన్ కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ కమ్యూనిటీకి సంతాపం తెలియజేస్తున్నామని తెలిపింది. ప్రపంచంలోని వ్యక్తులంతా మతపరమైన భేదాలు లేకుండా ఆయన కోరుకున్నట్లుగా ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు తమ భాగస్వాములతో కలిసి పనిచేస్తామని చెప్పింది.బ్రిటన్ పౌరసత్వం కలిగిన 88 ఏండ్ల ఆగాఖాన్ స్విట్జర్లాండ్‌లో జన్మించారు. 1957లో తన 20 ఏండ్ల వయస్సులో ఇస్మాయిలీ ముస్లింల 49వ వంశపారంపర్య ఇమామ్‌గా నియమితులయ్యారు. వారసత్వంగా వస్తున్న గుర్రపు పెంపకంతోపాటు అనేక ఇతర వ్యాపారాల్లో రాణించారు. యూకే, ఫ్రాన్స్, ఐర్లాండ్ వంటి దేశాల్లో నిర్వహించే గుర్రాల రేసుల్లో ఆయన పాల్గొన్నారు. షేర్గర్ జాతికి చెందిన గుర్రంతో ఆయన రేసుల్లో పాల్గొనేవారు. 1967లో ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్‌ను స్థాపించారు. ఇది ప్రపంచంలోనే వందలాది దవాఖానలు, విద్యా, సాంస్కృతిక సంస్థలను అభివృద్ధి చేయడంతోపాటు నిర్వహిస్తున్నది. ఆయన సేవలకు గాను 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించింది. నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అత్యున్నత పౌరపురస్కారాన్ని అందుకున్నారు. కాగా, ఇస్మాయిలీ ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్ల మంది ఉన్నారు. వారిలో 5 లక్షల మంది పాకిస్థాన్‌లో ఉన్నారు. అదేవిధంగా భారత్, అఫ్గానిస్థాన్, ఆఫ్రికాలో కూడా ఇస్మాయిలీ ముస్లిం జనాభా ఉన్నది.

### ఎల్బీనగర్ లో కుప్పకూలిన హోటల్ గోడ... ముగ్గురు మృతి

హైదరాబాద్ : నగరంలోని ఎల్బీనగర్ లోని ఓ హోటల్ గోడ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతిచెందగా, మరి కొందరు కూలీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. భవనం సెల్లార్ తవ్వకాల్లో మట్టిదిబ్బలు కూలాయి. మృతులు బిహార్ కు చెందిన కార్మికులుగా సమాచారం. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది%

## మోడీకి వినతి..కులగణన,బీసీ రిజర్వేషన్లు.. ఆమోదించండి



హైదరాబాద్,తెలంగాణలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా కులగణన, బీసీ రిజర్వేషన్‌కు పచ్చ జెండా ఊపింది. తాజాగా మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో ప్రధానంగా ఈ రెండు అంశాలపై చర్చించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ఈ రెండు అంశాలను కూడా.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీలో ఈ రెండు అంశాలపై కూలంకషంగా చర్చించి.. ఆమోదం తెలిపింది. ఇక, వీటిని మంగళవారమే అసెంబ్లీలో ప్రవేశ పెట్టి.. చర్చించి.. ఆవెంటనే ఆమోదించనున్నారు. అనంతరం కేంద్రానికి పంపనున్నారు.

కుల గణన..

రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే.. కులగణన చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తాజాగా కొన్నాళ్ల కిందటే గణన చేపట్టారు. ఇది పూర్తియిన విషయం తెలిసిందే. 46 శాతానికి పైగా ప్రజలు బీసీలేనని ఈ సర్వే చాటింది. అదేవిధంగా ముస్లింలలో ఉన్న బీసీలను(దూదేకులు, నూర్ బాషాలు, మస్తాన్‌లు) వంటివారు మరో 10 శాతం ఉన్నారని లెక్కతేలింది. ఈ నేపథ్యంలో దీనిని అధికారికంగా ఆమోదిస్తూ.. కేబినెట్ నిర్ణయించింది. అయితే.. ఇది కేంద్రం ఆమోదించాల్సిన అవసరం ఉండడంతో ప్రభుత్వం ఆదిశగా కేంద్రానికి పంపనుంది.

రిజర్వేషన్లు..

బీసీ జనాభా రాష్ట్రంలో ఎక్కువ మంది ఉన్ననేపథ్యంలో వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది రేవంత్ రెడ్డి సర్కారు వ్యూహం. ఈ క్రమంలోనే .. దీనికి సంబంధించి అంశాన్ని కూడా కేబినెట్ సమగ్రంగా చర్చించి ఆమోదించింది. అయితే.. ఇది రాజ్యాంగంతోనూ రాష్ట్రపతితోనూ కూడుకున్న వ్యవహారం కావడంతో తాజాగా అసెంబ్లీలో చర్చించిన అనంతరం.. తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారు. ఈ రెండు అంశాలకు మోడీ సర్కారు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జట్ సమావేశా ల్లోనే వీటిని ఆమోదించుకునే దిశగా కాంగ్రెస్ ఎంపీలు ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది.

ఇక, మూడోది..

తాజా కేబినెట్ భేటీలో చర్చకు వచ్చిన ముచ్చటగా మూడో అంశం.. ఎస్సీ రిజర్వేషన్‌పై ఏకసభ్య కమిటీ ఇచ్చిన రిపోర్టు. ఈ నివేదికకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే.. దీనిని కూడా అసెంబ్లీలో చర్చించనున్నారు. అనంతరం కేంద్రానికి పంపించి.. అక్కడ ఆమోద ముద్ర వేయించుకున్నాక.. తెలంగాణలో అమలు చేస్తారు. ఎస్సీలను ఏ-బీ-సీలుగా వర్గీకరిస్తూ.. రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే.నివేదికను పరిశీలిస్తే.. ఎస్సీలను ప్రధానంగా మూడు వర్గాలు(ఏ, బీ, సీ)గా విభజించారు.

- గ్రూప్ ఏ: సంచార జాతులు
- గ్రూప్ బీ: మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం
- గ్రూప్ సి: మాల, మాల ఉపకులాలకు 5 శాతం రిజర్వేషన్

### మహాకుంభమేళా.. 39 కోట్ల మంది పుణ్యస్నానాలు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా 24వ రోజుకు చేరింది. ఈ కుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 39 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు.జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకూ 39 కోట్ల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు యూపీ అధికారులు తెలిపారు. ఇక ఇవాళ ఉదయం 37 లక్షల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించినట్లు పేర్కొన్నారు.

## బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ సర్కారు పూర్తిగా అబద్ధాలను ప్రచారం చేసింది



హైదరాబాద్,నిన్నటి అసెంబ్లీ సమావేశం.. తెలంగాణ ప్రజలకు రెండు విషయాలు స్పష్టం చేసిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఏడాదికాలంగా పూర్తిగా విఫలమవుతున్న ప్రభుత్వానికి దేనిపై కూడా స్పష్టత లేదని ఆయన విమర్శించారు.

బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ సర్కారు పూర్తిగా అబద్ధాలను ప్రచారం చేసిందని, అసెంబ్లీ లో సమర్పించిన డేటాపై రాష్ట్ర సర్కారుకే ఏమాత్రం క్లారిటీ లేదన్నారు కేటీఆర్. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి ఎంతమాత్రం లేదని నిన్నటితో తేలిపోయిందని, రిజర్వేషన్ల అంశంపై నిస్సిగ్గుగా కాంగ్రెస్ పార్టీ యూటర్న్ తీసుకుంది. కేంద్రంపైకి నెపం నెట్టి తప్పించుకోవాలని పన్నాగం వేసిందని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఇచ్చిన ఎన్నికల హామీలు, చెప్పిన గ్యారెంటీలు, చేసిన డిక్లరేషన్లన్నీ బూటకమని తేలిపోయిందని, అబద్ధాలు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్దిపొందడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకున్న రాహుల గాంధీ గారు తన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకుంటే మంచిదన్నారు కేటీఆర్. అంతేకాకుండా.. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధం.. ఈ సర్కారు నిబద్ధత వంద శాతం నకిలీ అని ఆయన ఆరోపించారు.

## సంపాదకీయం

**గురువారం 06-02-2025**

### మోసపూరిత బడ్జెట్

నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి దేశప్రజల ముందు వంచనా శిల్ప విన్యాసాన్ని ప్రదర్శించింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26వ ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో ప్రజలను మభ్య పరిచే మాటలే ఎక్కువ! వరుసగా ఎనిమిది సంవత్సరాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్న నిర్మలా సీతారామన్ అన్ని బడ్జెట్‌లలోనూ సామాన్యులను విస్మరించారు. తాజా బడ్జెట్‌లోనూ అదే ఒరవడి కొనసాగించి, మహా సంపన్నుల పట్ల మహా విధేయతను ప్రదర్శించారు. దేశంలోని మౌలిక సమస్యలను పూర్తిగా మరచిపోయిన తాజా బడ్జెట్ కార్పొరేట్ల చుట్టూ ప్రదక్షిణ చేసింది. ప్రైవేటీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారి విధానాలకు మరింతగా ఊతమిచ్చే ప్రతిపాదనలతో బడ్జెట్ పత్రాలు నిండిపోయాయి. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడాన్ని కేంద్ర పాలకులు ఘనంగా చెప్పుకుంటున్నారు. అయితే, దీనివల్ల లబ్ధి పొందే ప్రజానీకం దేశ వ్యాప్తంగా ఒక్క శాతం కూడా లేరన్న విషయాన్ని వారు దాచిపెడుతున్నారు. పైగా కార్పొరేట్లకు ఇచ్చిన రాయితీలతో పోల్చుకుంటే ఇది సముద్రంలో నీటిబొట్టంత కూడా లేకపోవడం గమనార్హం. దశాబ్ధకాలంగా దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు ,అసమానతలు, పేదరికం భారీగా పెరిగాయి. పొదుపు రేట్లు నేల చూపులు చూస్తున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులతో పాటు, ప్రైవేటు పెట్టుబడులు కూడా కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను తెగనమ్ముతున్నా ఆర్థిక వ్యవస్థ నానాటికీ తీసికట్టుగానే మారుతోంది. ఈ కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపడంలో కేంద్ర బడ్జెట్ పూర్తిగా విఫలమైంది. అదే సమయంలో జాతీయ దృక్పథం ఏమాత్రం లేకుండా సంకుచిత రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ సాగింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తావనే బడ్జెట్‌లో కనపడకపోవడం, త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌కు పథకాల వరద పారించడం దీనికి నిదర్శనం. వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం బీమా రంగంలో విదేశీ గుత్తపెట్టుబడిదారి సంస్థల ఆధిపత్యానికి దారి తీయనుంది. మౌలిక వసతుల కల్పన పేరుతో రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వేల వంటి కీలక సదుపాయాలను కార్పొరేట్లకు అప్పగించనున్నారు. రానున్న ఐదేళ్లకాలంలో ఈ పిపిపి ప్రాజెక్టుల విలువ 10 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అదే సమయంలో కీలకమైన వ్యవసాయ రంగానికి ఎటువంటి ఎటువంటి ఉపశమనమూ దక్కలేదు. రైతాంగం ఏళ్లతరబడి ఆందోళనలు చేస్తున్నా కనీస మద్దతు ధర అంశాన్ని పట్టించుకోలేదు. రుణ ఉపశమనంతో సహా ఇతర రాయితీలు లేవు.వంద జిల్లాలకు ప్రకటించిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించుకోవాల్సిఉంది. 2017 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగానే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మాటను మళ్లీ చెప్పారు. ఎరువులు, ఆహార,సబ్సిడీలు, పంటలబీమాకు కోతపడింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధులు పెంచలేదు. కార్మికులు, యువత, మహిళలు, పిల్లలు, ఇతర అణగారిన వర్గాలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు. వీరందరి జీవనస్థితిగతులు మెరుగుపరచకుండా, కొనుగోలుశక్తి పెంచకుండా వృద్ధి లక్ష్యాలను సాధించడం, దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యం కాదన్న ఆర్థికవేత్తల సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇక, ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం మరోసారి అన్యాయం చేసింది. విభజనతో కుదేలైన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించే విషయాన్ని ఎప్పుడో పక్కనపెట్టేశారు. ఇతరత్రా విభజన హామీల అమలు అంశాన్ని కూడా పట్టించుకోవడం లేదు. కీలకమైన రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటి అంశాలు బడ్జెట్‌లో కనీసం ప్రస్తావనకు కూడా నోచుకోలేదు. ఉడప ఉక్కు పరిశ్రమది ఇదే దుస్థితి. ఈ తరహా నిర్లక్ష్యాన్ని బిజెపికి కొమ్ము కాస్తున్న టిడిపి, జనసేనలు సమర్ధించుకోవచ్చు. ప్రధాన ప్రతిపక్షమైన వైసిపి నోరు విప్పకపోవచ్చు. కానీ, రాష్ట్ర ప్రజలు ఆగ్రహించకమానరు. ధరలు, నిరుద్యోగం, ఆకలిని పెంచి, ప్రైవేటీకరణ అజెండాను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్న కేంద్ర బడ్జెట్‌పై నిరసన వ్యక్తం కావడం సహజం.

# వాణిజ్య యుద్ధం.. ఎవరికి లాభం?



కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు. ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్షపదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం.కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం.సుంకాల పెంపువల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం. తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం.బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థనే ఖాతరు చేయని ట్రంప్, డబ్ల్యుటిఒ ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తారని అనుకోలేం. ఈ సందర్భంగా మిన్నెసోటా గవర్నర్ అమీ క్లోబుచర్ అన్న మాటలు ప్రస్తావనార్హం. 'ట్రంప్ వచ్చాక గందరగోళం పెరిగింది. అవినీతి పెరిగింది. కోడిగుడ్ల ధరలు సైతం పెరిగాయి.ఇప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థకు కావలసింది ఇది కాదు. ఉలిని వాడటానికి బదులు ఆయన పెద్ద సుత్తిని వాడుతున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. గోటితో పోయేదానికి ట్రంప్ గొడ్డలి వరకూ తీసుకువెళ్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం ద్వారా నష్టనివారణ చర్యలు చేపట్టింది. వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్న ప్రధాని మోడీ.. ట్రంప్‌తో జరిపే ద్వైపాక్షిక చర్చలలో సుంకాల పెంపు సమస్యతోపాటు అగ్రరాజ్యంతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందడుగు వేయాలి.

# కాలుష్యంపై కానరాని హామీ!



ఢిల్లీ ,ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధం గా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది.ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి.అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు.'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది.పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

## కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

హైదరాబాద్, టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. దిల్ రాజుతో పాటు టాలీవుడ్‌కు

## చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

న్యూఢిల్లీ,సరిహద్దులో చైనా దురాక్రమణ అంటూ..లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్– చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్–చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 'చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు' అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీచేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## రాజకీయాలకు గుడ్‌బై చెప్పారా?

అమరావతి,వైసీపీ అధినేత జగన్‌కు ఆప్తుడు ఆయన. 15ఏళ్లుగా నమ్మినబంటుగా ఆయన వెన్నంటి నడిచారు విజయసాయిరెడ్డి. ఏమైందో ఏమో తెలియదు కానీ..కొన్నాళ్లుగా అధిష్టానంతో గ్యాప్, సొంత ఎజెండాతో పనిచేశారన్న ప్రచారం నేపథ్యంలో ఫ్యాన్ పార్టీకి, రాజకీయాలకు గుడ్‌బై చెప్పేశారు. ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదని..పాలిటిక్స్‌కు దూరంగా ఉండి వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. అలా ప్రెస్‌మీట్ పెట్టి, ట్వీట్ చేసి మరీ పది రోజులు కూడా అయిపోలేదు. అప్పుడే ట్విస్టుల మీద ట్విస్టులు ఇస్తున్నారు విజయసాయిరెడ్డి.వైసీపీలో నంబర్–2గా ఉంటూ పదిహేనేళ్ళుగా తెలుగు రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న విజయసాయిరెడ్డికి ఒక్కసారిగా రాజకీయ వైరాగ్యం కమ్ముకుంది. నాకొద్దీ రాజకీయం అని ఫైన్ మార్నింగ్ అనేసుకున్నారు. అంతే స్పీడ్‌గా పెద్ద ట్వీట్ రాసుకొచ్చారు. డేట్ టైం చెప్పి మరీ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇక నుంచి రాజకీయాల గురించి మాట్లాడితే ఒట్టు అని పెద్ద మాటే చెప్పారు. కానీ వారం, పది రోజులు అయిపోలేదు.కాంగ్రెస్‌లో కల్లోలం రేపుతున్న వరుస ఇష్యూస్.. ఇది హస్తం పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తూ..

మళ్లీ పొలిటికల్ ట్వీట్లు

అప్పుడే స్టీరింగ్ తిప్పేశారు. మళ్లీ పొలిటికల్ ట్వీట్లు చేస్తున్నారు. అంతేకాదు విజయసాయిరెడ్డి నాలుగు రోజుల కింద హైదరాబాద్‌లోని షర్మిల ఇంటికి వెళ్లి..దాదాపు మూడు గంటల పాటు భేటీ అయ్యారని టాక్. అక్కడే లంచ్ కూడా చేశారట. ఈ విషయం ఇప్పుడు అటు వైసీపీ, ఇటు కాంగ్రెస్‌లో చర్చకు దారితీస్తోంది. గతంలో తాను చేసిన విమర్శలపై షర్మిలకు క్లారిటీ ఇచ్చారట విజయసాయిరెడ్డి. అయితే ఈ ఇద్దరు ఫ్యూచర్‌లో ఒకే ప్లాట్ ఫామ్ మీద పాలిటిక్స్ చేయబోతున్నారన్న గుసగుసలు మొదలయ్యాయి.షర్మిలతో భేటీ సంగతి అట్లుంటే..జగన్ లండన్ నుంచి తిరిగి వస్తున్న వేళ ఆయనకు పంపించిన లేఖలోనూ రాజకీయాల గురించే ప్రస్తావించారు విజయసాయిరెడ్డి. వైసీపీ మళ్ళీ 2029లో అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. దీంతో రాజకీయాలు వద్దనుకున్న వేళ మళ్ళీ ఈ పొలిటికల్ లవ్ లెటర్లేమిటీ అన్న చర్చ జరుగుతోంది.బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గురించి ట్వీట్ చేసి చర్చకు దారి తీశారు విజయసాయిరెడ్డి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మిడిల్ క్లాస్ బడ్జెట్‌గా చరిత్రలో నిలిచిపోతుందని రాసుకురావడం హైలెట్. ఆయన ఎన్డీయే ప్రభుత్వం బడ్జెట్‌ను పొగుడుతున్నారంటే..బీజేపీ వైపు మొగ్గు చూపిస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది.

కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు

ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పినపుడు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు చెప్పుకున్నారు విజయసాయిరెడ్డి. ఇప్పుడు కేంద్ర బడ్జెట్ బాగుందని అంటున్నారు. అయితే రాజకీయాలకు దూరమని చెప్పి..ఓవైపు వైసీపీపై స్వీట్ వాయిస్ వినిపిస్తుండటం..బీజేపీ కోసం బ్యాండ్ బాజా మోయిస్తూ..షర్మిలతో భేటీ అయ్యి..పొలిటికల్ హాట్ టాపిక్ అవుతున్నారు విజయ సాయిరెడ్డి.అయితే ప్రస్తుతం ఆయన యాక్టీవ్‌గా ఉండటం చూస్తుంటే ..పార్టీకి, ఎంపీ పదవికి రిజైన్ వెనుక ఏదో ఒత్తిడి ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. బీజేపీని పొగడటం, మళ్ళీ రాజకీయ ట్వీట్లు చేస్తుండటం బట్టి చూస్తుంటే..సమ్ థింగ్ ఈజ్ దేర్ అన్న టాక్ వినిపిస్తోంది.అయితే విజయసాయిరెడ్డి నిజంగానే వ్యవసాయం కోసమే రాజకీయాలకు గుడ్‌బై చెప్పారా.? లేక రాజకీయ వ్యవసాయం చేస్తున్నారా అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. తెరవెనుక మంత్రాంగం నడిపి..తన వ్యవహారాలను చక్కబెట్టుకునేందుకే ఆయన వైసీపీని వీడారని అనుకునేవాళ్లు ఉన్నారు. ఏదైనా రాజకీయాలను వదిలేస్తున్నానని విజయసాయిరెడ్డి ప్రకటించారు కానీ..తన ట్విట్టర్ అకౌంట్‌ను మాత్రం రాజకీయాల కోసమే వాడుకుంటున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. భవిష్యత్‌లో విజయసాయిరెడ్డి రాజకీయ వ్యవసాయం ఎలా ఉండబోతుందనేది చూడాలి మరి.

## యధాతథంగా పాతపన్ను విధానం

న్యూఢిల్లీ, యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే– బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

న్యూఢిల్లీ,అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదేవిధంగా.. మహాకుంభమేళా లో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఆరోపణలపై మంగళవారం భాజపా ఎంపీ హేమమాలిని స్పందించారు. ఆ ఘటనను పెద్దదిగా చేసి చూపుతున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఆరోపణలను తోసిపుచ్చారు.'అసత్యాలు మాట్లాడటమే అఖిలేశ్ యాదవ్ పని. మేం కూడా కుంభమేళాను సందర్శించాం. కుంభమేళాకు ఎంతోమంది వస్తున్నారు. అంతమంది వస్తున్నప్పుడు నిర్వహణ కష్టమైనప్పటికీ.. యూపీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా బాగా నిర్వహిస్తోందని అన్నారు.

# స్పీకర్ దక్కనిది అందుకే..

అమరావతి,గత రెండు పర్యాయాలు సొంతంగా మెజారిటీ సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీకి ఈసారి ఎన్నికలు మాత్రం చుక్కలు చూపించాయి. సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోవడమే కాదు.. ప్రతిపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమికి మెరుగైన సీట్లు దక్కాయి. ఇలాంటి పరిస్థితుల్లో లోక్ సభ స్పీకర్ పదవి అత్యంత కీలకం.

సంఘ్/బీజేపీ నేపథ్యం ఉంటేనే..

బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వంలో కీలక పదవులు దక్కాలంటే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) నేపథ్యం ఓ పెద్ద అర్హత. గవర్నర్ వంటి పదవులు సంఘీయులకే దక్కుతాయి. అలాంటిది కీలకమైన పరిస్థితుల్లో లోక్ సభ స్పీకర్ అంటే.. మరో చాన్స్ ఉండదు. కాగా, ఇటీవల స్పీకర్ గా మరోసారి ఓం బిర్లాకే అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పదవి ఎవరికి దక్కుతుందోనని కొద్ది రోజుల పాటు సస్పెన్స్ నెలకొంది. ఓ దశలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేరు ప్రముఖంగా వినిపించింది.

టీడీపీ.. బీజేపీ వయా కాంగ్రెస్

పురంధేశ్వరి దివంగత మహా నటుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ కుమార్తె. ఆమెది టీడీపీ నేపథ్యం. అయితే, తన తండ్రిని పదవీచ్యుతుడిని చేశాక.. చంద్రబాబు నాయుడతో విభేదాల రీత్యా ఆ పార్టీకి దూరంగా ఉన్నారు. 2004 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో చేరారు. 2014 వరకు కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఏపీ విభజనతో కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఇదే నేపథ్యం పురంధేశ్వరికి బీజేపీలో మరింత ఉన్నత పదవులు దక్కేందుకు అడ్డంకిగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పార్టీలో పదవుల వరకే?

పురంధేశ్వరికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, బీజేపీ మహిళా మోర్చా పదవులు ఇచ్చినా.. పదేళ్ల నుంచి ప్రభుత్వంలో పదవులు మాత్రం దక్కలేదు. ఇటీవలి ఎన్నికల్లో ఆమె రాజమహేంద్రవరం నుంచి ఎంపీగానూ గెలిచారు. కేంద్ర కేబినెట్ లోనూ చోటివ్వలేదు. ఇక డిప్యూటీ స్పీకర్ పదవిని బీజేపీ మిత్రపక్షానికి కేటాయించే ఆలోచన ఉంది. మరి పురంధేశ్వరిని పార్టీ బాధ్యతల్లోనే కొనసాగిస్తారా? లేక ముమ్ముందు కేబినెట్ లో చోటిస్తారా? అనేది చూడాలి.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

అమరావతి,రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించెందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు.. వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

# భూటాన్‌తో బంధం.. ఈశాన్యానికి బలం



సెంట్రల్ డెస్క్:భూటాన్ తన పెద్ద పొరుగు దేశాలు చైనా, భారత్‌పై ఆధారపడడాన్ని నివారించేందుకు వాటితో సమతూకం పాటిస్తోంది. బిజెపి నాయ కత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పొరుగు దేశాలతో భారత్ సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. పాకిస్తాన్‌తో సాంప్రదాయకంగా శత్రుత్వంతోపాటు నేపా ల్‌తో, ఇటీవల బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు క్షీణించాయి. చైనా ఆర్థికంగా బలంగా ఉన్నప్ప టికీ, భారత్ ప్రజాస్వామ్య దేశం. అందువల్ల ఈ మార్పుల సమయంలో రాజకీయంగా క్రియాశీ లక పాత్ర పోషించగల స్థితిలో భారత్ ఉంది. 2013 నాటికి భూటాన్‌కు అపరిష్కృత సరిహద్దు వివాదాల కారణంగా చైనాతో లాంఛ నంగా దౌత్య సంబంధాలు లేవు. కౌటిల్యుని నీతి ప్రకారం భూటాన్ అంత శక్తిమంత మిత్ర దేశం కానప్పటికీ చైనాను నియంత్రించే భారత్ వ్యూహంలో కీలకం కాగలదు.నరేంద్ర మోడీ సారథ్యంలోని భారత ప్రభుత్వం పొరుగు దేశం భూటాన్‌పై అంతకంతకు ఎక్కువ దృష్టి పెడుతోంది. భూటాన్ బాగా బలమైన మిత్ర దేశం కానప్పటికీ మోడీ ప్రాంతీయ వ్యూహానికి కీలకం కాగలదు. మే ఎన్నికల్లో తన అఖండ విజయం దరిమిలా మోడీ తన తొలి అధికారిక దౌత్య పర్యటనకు భూటాన్‌ను ఎంచుకున్నారు. యుపిఎ హయాంలో భూటాన్ ప్రాంతీయ దౌత్యం కోసం సహాయ స్వీకరణ దేశంగా భారత ప్రాథమ్య మండలంగా పరిగణన పొందిన నేపథ్యంలో ఈ పరిణామం గమనార్హం. ఆ నిరుపేద హిమాలయ రాజ్య తొలి పర్యటనకు అర్హమైన, ముఖ్యమైన పొరుగు దేశంగా ఎన్నడూ పరిగణన పొందలేదు. మోడీ ఎంతో ఆచితూచి తీసుకున్న దౌత్యపరమైన నిర్ణయమా లేక ఈ ప్రాంతంలో 'రాజకీయ సుస్థిరత, పురోభివృద్ధి, శాంతి' ధ్యేయం దిశగా ఔదార్య పూర్వకంగా అనుసరించిన ఎత్తుగడా అనే ప్రశ్నను ఇది లేవనెత్తుతోంది.భౌగోళికంగా, భూటాన్ దక్షిణాన భారత్‌లోని నాలుగు పొరుగు రాష్ట్రాలకు, ఉత్తరాన, ఈశాన్యాన చైనాకు మధ్య ఇరుక్కుపోయి ఉంది. భూటాన్– చైనా సరిహద్దు అత్యంత పర్వతమయ హిమాలయ ప్రాంతంలో సుమారు 477 కి.మీ. మేర ఉంది. సరిహద్దు దక్షిణాన భూటాన్‌లోని ఉత్తర ప్రాంతాలను, సరిహద్దుకు ఉత్తరంగా చైనాలోని టిబెట్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రాంతంతో అనుసంధానిస్తున్నది. భూటాన్– చైనా సరిహద్దును సరిగ్గా గుర్తించలేదు. రెండు దేశాల మధ్య దీర్ఘ కాలంగా సాగుతున్న ఉద్రిక్తతకు అది కారణంగా ఉంటున్నది. భూటాన్‌తో భూప్రాంత వివాదాలు సంఘర్షణకు అవకాశం కల్పించేవిగా ఉన్నాయి. 1984 దరిమిలా రెండు ప్రభుత్వాలు ఉద్రిక్తతల తగ్గింపునకు సరిహద్దు, భద్రత అంశాలపై ఎప్పటికప్పుడు చర్చలు జరిపాయి. భారత్, భూటాన్ మధ్య సరిహద్దు 699 కి.మీ. సుదీర్ఘ అంతర్జాతీయ సరిహద్దు. అది రెండు దేశాలను వేరు చేస్తున్నది. ఆ సరిహద్దు భారతీయ రాష్ట్రాలు అసోం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లను తాకుతున్నది. భారత– భూటాన్ సరిహద్దును సించులా సంధి ద్వారా 1865 నవంబర్ 11న ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఒక ఆసక్తికర విషయం ఏమిటం, భారత ఈశాన్య జనాభాకు బౌద్ధమతం ద్వారా భూటాన్ జనాభాతో మతపరమైన సంబంధం ఉండడం. అసోంలోని కొక్రఝార్‌ను గెలెఫుతో కలుపుతూ ఒక రైలు మార్గం నిర్మాణంతో పాటు భారత్ సరిహద్దులో గల గెలెఫులో ప్రత్యేక పరిపాలన ప్రాంతం (ఎస్‌ఎఆర్)ను అభివృద్ధి చేయడం గురించి భూటాన్ రాజు జిగ్మె ఖేసర్ నంగ్యాల్ వాంగ్‌చుక్ ప్రకటించడం న్యూఢిల్లీ పారా దౌత్య కృషిలో ఈశాన్య ప్రాంతం ఏ విధంగా ముఖ్య పాత్రధారిగా ఆవిర్భవిస్తోందో తేటతెల్లం చేస్తోంది. వాంగ్‌చుక్ ఎనిమిది రోజుల పర్యటనపై ఇటీవల భారత్‌కు వచ్చినప్పుడు ఆయన తన పర్యటనను ఈశాన్య రాష్ట్రం అసోంతో మొదలుపెట్టారు. ఆయన ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో చర్చలు జరిపారు. తన పర్యటనలో భూటాన్ రాజు గౌహతిలోని కామాఖ్య ఆలయానికి వెళ్లారు. ఆయన అక్కడ బౌద్ధ మతం, తంత్రం మధ్య సంబంధాలను అన్వేషించారు.ప్రపంచ ప్రఖ్యాత ఒంటికొమ్ము ఖడ్గమృగాల కేంద్రమైన కజిరంగా నేషనల్ పార్క్‌ను కూడా ఆయన సందర్శించారు. అక్కడ ఆయన సఫారీని ఆస్వాదించి ఆ తరువాత జోర్హాట్ నుంచి న్యూఢిల్లీకి వెళ్లారు. భూటాన్‌కు తిరిగి చేరుకున్న తరువాత వాంగ్‌చుక్ డిసెంబర్ 17న హిమాలయ రాజ్యం జాతీయ దినోత్సవం సందర్భంగా గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీగా పేర్కొంటున్న గెలెఫు ఎస్‌ఎఆర్ అభివృద్ధి గురించి ప్రకటించారు. గెలెఫు భారత్ నుంచి భూటాన్‌లోకి మూడు ప్రధాన ప్రవేశ కేంద్రాల్లో ఒకటి. తక్కిన రెండూ తూర్పున సంద్రుప్ జోంగ్‌ఖర్, పశ్చిమాన ఫుంట్‌షోలింగ్. రాజు ఆ ప్రాజెక్టును ప్రకటిస్తూ 'అసోం, ఈశాన్య భారత రాష్ట్రాల ద్వారా గెలెఫు లేదా సంద్రుప్ జోంగ్‌ఖర్ నుంచి మయన్మార్, థాయిలాండ్, కాంబోడియా, లావోస్, వియత్నాం, మలేషియా, సింగపూర్‌కు భూతల అనుబంధం దక్షిణాసియాను ఆగ్నేయాసియాకు అనుసంధానించే చైతన్యభరిత ఆర్థిక కారిడార్' అని చెప్పారు. గెలెఫు ఎస్‌ఎఆర్ ప్రాజెక్టుపై వాంగ్‌చుక్ ప్రకటన, అసోంలోని కొక్రఝార్‌ను గెలెఫుతో అనుసంధానిస్తూ 57.5 కిమీ రైలు మార్గం అభివృద్ధి యత్నంతో పాటే జరిగింది.రాజు వాంగ్‌చుక్ ఢిల్లీ పర్యటన సమయంలో ఆయనకు, మోడీకి మధ్య చర్చల ఫలితమైన రూ.10 బిలియన్ ప్రాజెక్టు రెండు దేశాల మధ్య రైలు అనుసంధానంలో చరిత్రాత్మక మైలురాయి అవుతోంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేయడంలో సజావు వాణిజ్యం ప్రధాన పాత్రను గుర్తిస్తూ అసోంలోని దరాంగాలో గల ప్రస్తుత లాండ్ కస్టమ్స్ స్టేషన్‌ను సమీకృత చెక్ పోస్ట్ స్థాయికి పెంచేందుకు ప్లాన్లు ఉన్నాయి. ఇది గెలెఫు వద్ద భూటాన్ వైపు మౌలిక వసతుల పెంపుతో కలసి మరింత సమర్థంగా, క్రమబద్ధంగా సీమాంతర వాణిజ్య వాతావరణం ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తుంది. భూటాన్‌కు టిబెట్‌తో పటిష్ఠమైన సాంస్కృతిక, చారిత్రక, మతపరమైన, ఆర్థిక సంబంధాలు ఉన్నాయి. చైనా 1950 దశకంలో టిబెట్‌ను స్వాధీనం చేసుకున్నప్పుడు టిబెట్‌తో ఆ సంబంధాలు దెబ్బ తిన్నాయి. టిబెట్ వలే కాకుండా భూటాన్‌కు చైనా సార్వభౌమత్వం కింద ఉన్న చరిత్ర లేదు. కానీ 1910లో పునాఖా సంధి దృష్టా బ్రిటిష్ రాజ్ హయాంలో బ్రిటన్ సార్వభౌమత్వం పరిధిలోకి భూటాన్ వెళ్లింది. పునాఖా సంధి కింద బ్రిటన్ భూటాన్ స్వాతంత్ర్యానికి గ్యారంటీ ఇచ్చి, భూటాన్ రాయల్ ప్రభుత్వానికి పెంచిన స్టైపెండ్‌ను మంజూరు చేసి, భూటాన్ విదేశాంగ వ్యవహారాలను తన అజమాయిషీలోకి తెచ్చుకుంది. ఈ సంధి భూటాన్ విదేశాంగ సంబంధాలను మరొక సార్వభౌమ దేశానికి బదలీ చేయసాగినప్పటికీ, ఆ సంధి ఏ ప్రాంతీయ లేదా వలసవాద దేశం ఎన్నడూ ఆక్రమించుకోని కొన్ని ఆసియా రాజ్యాల్లో ఒకటిగా భూటాన్ స్వాతంత్ర్యాన్ని ధ్రువీకరించింది.టిబెట్‌తో భూటాన్ సరిహద్దును ఎన్నడూ అధికారికంగా గుర్తించలేదు. చైనీస్ అంతర్యుద్ధంలో మెయిన్‌ల్యాండ్ చైనాను చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ తన నియంత్రణలోకి తీసుకున్న తరువాత ఆ భూ ప్రాంతపూ ఆధిపత్యాన్ని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (పిఆర్‌సి) కొనసాగిస్తోంది. టిబెటన్ ప్రభుత్వం, పిఆర్‌సి కేంద్ర ప్రభుత్వం మధ్య 17 అంశాల ఒప్పందం దరిమిలా చైనా– భూటాన్ సరిహద్దులో చైనా వైపు సైనికుల సంఖ్య పెరుగుదలతో భూటాన్ లాసా నుంచి తన ప్రతినిధిని ఉపసంహరించుకున్నది. 1959 టిబెట్ తిరుగుబాటు, 14వ దలైలామా పొరుగున ఉన్న భారత్‌లోకి ప్రవేశించడతో చైనాతో భూటాన్ సరిహద్దు భద్రత భూటాన్‌కు తప్పనిసరి అయింది. సుమారు ఆరు వేల మంది టిబెటన్లు భూటాన్‌కు పారిపోగా, వారికి ఆశ్రయం మంజూరైంది. అయితే, మరింత మంది కాందిశీకులు రావచ్చుననే భయంతో భూటాన్ ఆ తరువాత చైనాతో తన ఉత్తర సరిహద్దును మూసివేసింది. భారత్‌తో భూటాన్ సన్నిహిత సంబంధాల కారణంగా కూడా భూటాన్– చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. 2017లో భారతీయ సైన్యం, చైనా పిఎల్ఎ మధ్య ఘర్షణ చోటు చేసుకున్న డోఖ్లామ్ పీఠభూమి తమదేనని చైనా, భూటాన్ ప్రకటించుకున్నాయి. చైనాకు, 14 వేల అడుగుల డోఖ్లామ్ పీఠభూమి మీదుగా రోడ్లు నిర్మించడం రెండు ప్రధాన వ్యూహాత్మక అవసరాలు తీరుస్తుంది. మొదటిది, ఒక రోడ్ నెట్‌వర్క్ ఆ ప్రాంతంలో చైనా మరింతగా పాతుకుపోవడానికి వీలు కల్పిస్తుంది. దీని వల్ల ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న సరిహద్దు చర్చలకు ముగింపు పలుకుతూ భూప్రాంత వివాదంలో భూటాన్ విషయంలో చైనా తాను అనుకున్న పని నెరవేర్చుకున్నట్లు అవుతుంది.ఇక రెండవది, కొత్త మౌలిక వసతుల వల్ల సిలిగురి కారిడార్‌పై దృష్టి నిలిపే కీలక లోయ చైనీస్ సైనికులకు అందుబాటులోకి వస్తుంది. 'చికెన్స్ నెక్' గా పేర్కొనే ఆ కారిడార్ భారత ఈశాన్య రాష్ట్రాలను తక్కిన దేశంతో అనుసంధానించే ఇరుకైన భూమార్గం. భారతీయ సైనిక స్థావరాలపై నిఘా వేయడానికి, సంఘర్షణ సంభవించినప్పుడు భారతీయ సరఫరా మార్గాలను దెబ్బ తీయడానికి ఆ ఎత్తైన ప్రదేశంలో చైనా బలగాలు తమ స్థావరాలను ఉపయోగించుకోవచ్చు.అయితే, చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) దరిమిలా చైనాతో భూటాన్ సంబంధాలు మెరుగయ్యాయి. సాధారణంగా, భూటాన్ తన పెద్ద పొరుగు దేశాలు చైనా, భారత్‌పై ఆధారపడడాన్ని నివారించేందుకు వాటితో సమతూకం పాటిస్తోంది. బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పొరుగు దేశాలతో భారత్ సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. పాకిస్తాన్‌తో సాంప్రదాయకంగా శత్రుత్వంతోపాటు నేపాల్‌తో, ఇటీవల బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు క్షీణించాయి. చైనా ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ, భారత్ ప్రజాస్వామ్య దేశం. అందువల్ల ఈ మార్పుల సమయంలో రాజకీయంగా క్రియాశీలక పాత్ర పోషించగల స్థితిలో భారత్ ఉంది. 2013 నాటికి భూటాన్‌కు అపరిష్కృత సరిహద్దు వివాదాల కారణంగా చైనాతో లాంఛనంగా దౌత్య

# ఎన్ని చేయాలో అన్నీ చేశారు.. గెలుపు చూపించారు!

అమరావతి,రాష్ట్రంలో వివిధ నగర కార్పొరేషన్లు, మునిసిపాలిటీల ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ స్థానాలకు రెండురోజులుగా జరిగిన ఉపఎన్నికలు మొత్తం అధికార కూటమి పార్టీల వశం అయ్యాయి. హిందూపురం మునిసిపల్ ఛైర్మన్ స్థానాన్ని, పలు మునిసిపాలిటీల వైస్ ఛైర్మన్ స్థానాలను తెలుగుదేశం గెలుచుకుంది. ప్రత్యేకించి తిరుపతి నగర డిప్యూటీ మేయర్ స్థానాన్ని అత్యంత ఉద్రిక్తపూరితమైన, వివాదాస్పదమైన వాతావరణంలో.. మొదటిరోజు వాయిదాపడి, రెండోరోజు జరిగిన ఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి మునికృష్ణ గెలిచారు. ఈ స్థానాన్ని తమ చేజారకుండా చూడడానికి భూమన కరుణాకర్ రెడ్డి, కొడుకు అభినయ్ రెడ్డి చివరివరకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.సాధారణంగా రాష్ట్రంలో అధికారంలోకి ఒక పార్టీ వచ్చిన తర్వాత.. మునిసిపాలిటీల, జడ్పీలు తదితర అన్ని వ్యవస్థల్లోనూ తమ జెండా ఎగిరేలా చూడాలనుకోవడం చాలా సహజం. అందుకోసం సాధారణంగా అక్కడి స్థానిక ప్రజాప్రతినిధుల్ని ప్రలోభపెట్టడం జరుగుతూ ఉంటుంది. చాలా సందర్భాల్లో నగదు రూపేణా ప్రలోభపెట్టేంత అవసరం కూడా ఉండదు. కాంట్రాక్టులు, ఇతర మార్గాల్లో లబ్ధి చేకూర్చే ప్రలోభాలతోనే లొంగదీసుకుంటారు.కొన్ని సందర్భాల్లో డబ్బు ఆఫర్లు, అంతకంటె కాస్త ఎక్కువ సందర్భాల్లో బెదిరింపులతో లొంగదీసుకుంటారు. తమ ప్రత్యర్థి పార్టీకి చెందిన స్థానిక ప్రతినిధుల్ని లొంగదీసుకోవడానికి ఎన్నెన్ని మార్గాలను జనం ఊహించగలరో.. వాటన్నింటినీ మించి.. అడ్డదారులు తొక్కుతూ తెలుగుదేశం వారు వైసీపీకి చెందిన కౌన్సిలర్లను, కార్పొరేటర్లను తమ జట్టులో చేర్చుకున్నారు. మొత్తానికి సోమ, మంగళవారాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో మొత్తంగా కూటమికే విజయాలు దక్కాయి.వీటిలో హిందూపురం మునిసిపాలిటీ ఛైర్మన్ గిరిని దక్కించుకోవడం ఒక కీలక విజయం. నిజం చెప్పాలంటే.. దానికంటె ఎక్కువగా.. తిరుపతి నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉద్రిక్తంగా సాగింది. గతంలో అక్కడ కార్పొరేషన్ ఎన్నికలు జరిగినప్పుడు ఉన్న 49 స్థానాల్లో వైసీపీ 48 దక్కించుకుంది. తెలుగుదేశం గెలిచింది ఒకే ఒక్క



సీటు! అలాంటిది.. రాష్ట్రంలో గద్దెమీదికి ఎన్డీయే కూటమి రాగానే.. పలు విడతల్లో తిరుపతి కార్పొరేషన్ లో 22 మంది కార్పొరేటర్లను తమ జట్టులో చేర్చుకున్నారు.ఈలోగా.. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో డిప్యూటీ మేయరు పదవికి భూమన అభినయ రెడ్డి రాజీనామా చేయడం వలన ఏర్పడిన ఆ ఖాళీకి ఉప ఎన్నిక వచ్చింది. 22 మందిని చేర్చుకోవడం తృప్తి పడిన తెలుగుదేశం మరో అయిదుగురిని చేర్చుకునే ప్రయత్నం చేసింది. కిడ్నాప్ చేశారనే ప్రచారం జరిగింది. ఈ ప్రయత్నాలకు అభినయ్ అడ్డు నిలవడం చాలా పెద్ద రాద్ధాంతం జరిగింది. వైసీపీ కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సు మీద రాళ్ల దాడి జరిగింది. అనేక పరిణామాల నేపథ్యంలో సోమవారం ఎన్నిక వాయిదా పడి.. మంగళవారం జరిగింది.తెదేపాకు 26 ఓట్లు రాగా, వైసీపీకి కేవలం 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ పార్టీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఓటింగుకు గైర్హాజరు కావడం విశేషం. మొత్తానికి ప్రలోభాలు, బెదిరింపులు వీటిని మించి అనేక రకాల ప్రయత్నాలు చేసి, వ్యూహాలు అనుసరించి తెలుగుదేశం మునిసిపాలిటీల్లో పైచేయి చూపించింది.

# రాజ్యసభలో ప్రశ్నించిన సుధామూర్తి

న్యూఢిల్లీ, దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, విజయపురకు విమానాలు ఎప్పుడు వస్తాయని రాజ్యసభలో ప్రశ్నించారు. రాజ్యసభలో సుధామూర్తి మాట్లాడుతూ.. 'కర్ణాటకలో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ విజయపుర. పర్యాటకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్ పోర్ట్ సిద్ధం చేశారు. దీనిపై కర్ణాటక ప్రభుత్వంతో నేను మాట్లాడాను. కేంద్ర ప్రభుత్వం తమకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఈ సందర్భంగా ఓ విషయం అడుగుతున్నాను. విజయపురకు విమానాలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి. నేను ఎప్పుడు అడిగినా త్వరలోనే తెలుస్తుందని చెబుతున్నారు. ఈసారి అలా కాదు. కచ్చితంగా దీనిపై మాకు సమాధానం కావాలి. 54 సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఉన్నాయి. 140 కోట్ల భారతీయులకు ఇది చాలా తక్కువ అని నా అభిప్రాయం. దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో సివిల్ ఏవియేషన్ కాలేజీలు, కేంద్రాలు లేవు. దీనిపై కేంద్రం ఫోకస్ చేయాలి. ఇది మా రిక్వెస్ట్' అని సుధామూర్తి రాజ్యసభలో ప్రశ్న లేవనెత్తారు. సుధామూర్తి అడిగిన ప్రశ్నకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఇచ్చిన సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇది తిరుపతికి సంబంధించిన విషయం. అయితే సుధామూర్తిగారు విజయపుర పేరును ఇక్కడ ప్రస్తావించారు. విజయపురకు త్వరలోనే విమానాలు వస్తాయి. ఇదే ఏడాది అది అమలు చేస్తాం. కావాలంటే లిఖిత పూర్వకంగా మీకు సమాధానం ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దీనిని సాధ్యం చేస్తాం. సివిల్ ఏవియేషన్ కాలేజీలు 54 మాత్రమే ఉన్నాయి. అందులో పైలట్లతో పాటు మెయింటనెన్స్ ఇంజినర్లకు ట్రైనింగ్ ఇస్తారు. మరో 3 కాలేజీకు అప్రూవల్ వచ్చింది. మరో 9 ఏవియేషన్ కాలేజీల కోసం కేంద్రం చర్యలు ప్రారంభించింది. ప్రతి ఏడాది 1500కు పైగా పైలట్లు శిక్షణ తీసుకుంటున్నారు. దేశంలో మరికొన్ని కాలేజీలు అవసరం ఉంది కనుక ఎవరైనా ప్రైవేట్ సంస్థలు ఇందుకోసం ముందుకొస్తే కేంద్రం వారికి సహకారం అందిస్తుంది. వచ్చే 5 ఏళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. 10 ఏళ్లలో 100, 20 ఏళ్లలో 200 విమానాశ్రయాలు నిర్మించి విమాన సర్వీసులు అందించాలని కేంద్రం భావిస్తోంది. కానీ విమానాశ్రయాలతో పాటు అక్కడ పార్కింగ్, ఆ స్థాయిలో స్థలం సేకరణ లాంటి చాలా అంశాలు ఆలోచించాలి. మౌలిక సదుపాయాలు కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే సుధామూర్తి గారితో ప్రత్యేకంగా సమావేశమై వివరాలు ఇస్తాం. సెషన్స్ లో మరోసారి ఈ విషయం ప్రస్తావన అవసరం లేదని' రామ్మోహన్ నాయుడు ఎంపీ సుధామూర్తి అడిగిన ప్రశ్నకు ఇచ్చి సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది.

# ఎక్కడ నిర్మిస్తారు?

హైదరాబాద్, తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అసలు డ్రై పోర్ట్ అంటే ఏమిటి? దాన్ని ఎక్కడ నిర్మిస్తారు? డ్రై పోర్ట్ వల్ల ప్రయోజనాలు ఏంటి? అనేది ఆసక్తికరంగా మారింది. ఆ వివరాల్లోకి వెళితే..సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను అట్రాక్ట్ చేసేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.

డ్రై పోర్ట్ అంటే..

డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయట. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానిం చడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తో ంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసిందట. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో ఎంవోయూ కుదిరినట్టు సమాచారం. ఆ తర్వాత 2021 జులైలో నల్గొండ దగ్గర 1400 ఎకరాల్లో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనకు కేసీఆర్ సర్కార్ ఆమోదం కూడా తెలిపిందట.

## బంగారం ధరలకు రెక్కలు

న్యూఢిల్లీ,మెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు ప్రకటించిన ట్రంప్ .. తదుపరి మెక్సికోకు మాత్రం విరామం కల్పించారు. అమెరికా వస్తువులపై పన్ను విధిస్తామని కెనడా ప్రకటించగా, చైనా కూడా ప్రతిస్పందించనున్న నేపథ్యంలో సోమవారం అమెరికా సహా ప్రపంచవ్యాప్త స్టాక్‌మార్కెట్లు నష్టపోయాయి. అనిశ్చితి పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసా ఇచ్చే పసిడిపైకి పెట్టుబడులు మళ్లడంతో అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర కొండెక్కింది. డాలర్ విలువ రూ.87.11కు చేరినందున, దేశీయంగా బంగారం ధర పెరుగుదల మరింత అధికంగా కనపడుతోంది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర తొలిసారిగా సోమవారం రూ.86,000ను తాకింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) ధర 2,829.57 డాలర్లకు చేరడం ఇందుకు నేపథ్యం. అయితే తదుపరి కొంత లాభాల స్వీకరణతో రాత్రి 11.30 గంటల సమయానికి ఔన్సు బంగారం ధర 2820 డాలర్లకు దిగి రావడంతో, హైదరాబాద్ బులియన్ విపణిలోనూ రూ.85,880 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది కూడా ఇప్పటివరకు బంగారానికి గరిష్ఠస్థాయే. జనవరి 30న తొలిసారిగా 10 గ్రా.మేలిమి బంగారం ధర రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000ను తాకగా, సోమవారం

# లోక్‌సభలో అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిన ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభో కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. గత పదేళ్లుగా కేంద్రంపై అవినీతి ఆరోపణలు లేవని.. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతి చేస్తారని విమర్శించారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభో మాట్లాడారు. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 25 కోట్ల మందిని పేదరికం నుంచి పడేశామని పేర్కొన్నారు. " వికసిత్ భారత్ సాధించడమే మా లక్ష్యం. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం. గత ప్రభుత్వాలు కేవలం గరీబీ హఠావో అనే నినాదాలు చేశాయి. మరికొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి పెట్టారు. మేము మాత్రం ప్రతీ ఇంటికి నల్లా నీరు అందించడంపై దృష్టి పెట్టాం.దేశవ్యాప్తంగా పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు మాత్రం పేదల గుడిసెల వద్ద ఫొటోలు మాత్రమే దిగుతారు. సభలో పేదల గురించి మాట్లాడితే మాత్రం ఆ నేతలు మొహం విసుగ్గా పెడతారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపిస్తే.. గ్రామాలకు వచ్చేసరికి 16 పైసలే ఉంటున్నాయని గతంలో ఓ ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఒకే ప్రభుత్వం ఉన్నా కూడా అదే పరిస్థితి ఉండేది. ఇప్పుడు మాత్రం ఢిల్లీ నుంచి రూపాయి పంపిస్తే గ్రామానికి కూడా రూపాయి చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేదే మా ప్రభుత్వ నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా దేశంలో పారదర్శకతను పెంచాం. 10 కోట్ల నకిలీ ఖాతాలు గుర్తించి వాటిని తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని నిల్వ చేశాం. గతంలో ఎప్పుడూ చూ సినా రూ.లక్షల కోట్ల అవినీతిపై వార్తలు వచ్చేవి. కానీ గత పదేళ్లుగా కేంద్రంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ (అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశిస్తూ) నిర్మాణం కోసం అవినీతి చేస్తారు.కానీ మా హయాంలో మౌలిక వసతుల కోసం భారీగా నిధులు కేటాయించాం. కేంద్రంలో గత పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలకు లాభం జరిగింది. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు చాలా మేలు జరిగిందని" ప్రధాని మోదీ అన్నారు.

# మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది.'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్ష్యం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు.రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు.'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే




పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఆప్ అధికారం నిలబెట్టుకోవాలని ఆశిస్తుండగా, తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వాంఛిస్తోంది.

# టచ్ చేసి చూడు కూటమి పై వైసీపీ ఎదురు దాడి



అమరావతి,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీసీ నాయకుల్లో రోజు రోజుకు ధీమా పెరుగుతుందంట. తమ మీద అరోపణలు చేస్తున్న కూటమి నేతలకు కనీసం కేసులు పెట్టే ధైర్యం లేదని, అనేక అంశాలకు సంబంధించి కొనసాగుతున్న దర్యాప్తులు నత్తనడకన సాగుతుండటంతో.. తమను టచ్ చేసే ధైర్యం కూడా వారికి లేదని అంటున్నారంట. వైసీపీ వారిపై టీటీడీ అక్రమాలు, మైనింగ్ దందాలు, ఫైల్స్ దగ్ధం, భూ అక్రమణలతో పాటు అనేక అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం ఆరంభంలో చూపించిన ఇంట్రస్ట్ తర్వాత చూపించడం లేదు. వాటి దర్యాప్తు పురోగతని కూడా పట్టించుకోవడం లేదు. దాంతో పదేళ్లైనా దర్యాప్తు కొన సాగుతూనే ఉంటుందని సెటైర్లు వినిపిస్తున్నాయి. ఆ ధీమాతోనే అరు నెలలుగా కేసుల భయంతో సైలెంట్ గా ఉన్న వారు ఎదురు దాడి ప్రారంభించారంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు తిరుమలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ టీటీడీలో అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. ఆ దిశగా చర్యలు తీసుకుని..విజిలెన్స్ విచారణకు అదేశించారు. విజిలెన్స్ కూడా గత ఏడు నెలలుగా విచారణ చేస్తుంది. అయితే ఆ విచారణలో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. విచారణ నివేదిక ఎప్పుడు వస్తుందో ?దోషులు ఎవరో తేల్చడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో అక్రమాలు, శ్రీవాణి నిధులు పక్కదారి, లడ్డూ నాణ్యత లోపాలు, గదుల అక్రమాలు, ప్రమోషన్లలో దందా, కొనుగోళ్లలో అక్రమాలు ఇలా అనేక విషయాలపై విచారణ సాగుతూ నే ఉంది. అయితే ఇప్పటి వరకు గతంలో టీటీడీ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారితో పాటు అప్పటి పాలక మండలిని ప్రశ్నించడం అటుంచి.. కనీసం నోటీసు కూడా ఇవ్వని పరిస్థితి.తర్వాత కొన్ని రోజులకే టీటీడీకి ప్రసాదం తయారీ కోసం సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందనే వాస్తావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా బయటపెట్టారు. దానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం. తర్వాత సుప్రీం కోర్టు ఏంటర్ అయి సీబీఐతో కలిసి జాయింట్ సిట్ ఏర్పాటు చకచకా జరిగిపోయాయి. వారం రోజుల పాటు సిట్ హాడావుడి కనిపించింది. ఆ విచారణనివేదిక ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి.ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతుందని అంటున్నారు. ఎప్పుడు పూర్తవుతుందో? దోషులెవ్వరో? కొనుగోలుకు సిఫార్సు చేసిన వారు ఎవరు? పాలక మండలి పాత్ర ఎంత? అప్పటి టీటీడీ చైర్మన్ ప్రమేయం? వీటిన్నటిపై సిట్ ఏం నిజం నిగ్గు తేల్చిందో తెలియదు. మొత్తం మీద కల్తీ నెయ్యిపై దర్యాప్తు పూర్తయ్యే లోగా పుణ్యకాలం కాస్తా గడిచిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైల్స్ దగ్ధం అయిన తర్వాత కుట్ర కోణం బయటపడింది. డీజీపీతో పాటు సిఐడి చీఫ్, రెవెన్యూ ప్రిన్సిపుల్ సెక్రటరీ సిసోడియా మదనపల్లి వచ్చారు. కేసులో కుట్ర కోణం ఉందని నిర్ధారించారు. కర్నూలు డిఐజి వచ్చి కేసు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. అప్పుడు సిసోడియా ఇచ్చిన పిలుపునకు బాధితులంతా బయటకు వచ్చారు. వేలాది మంది తమ భూములను పెద్దిరెడ్డి అండ్ టీమ్ ఎలా కబ్జా చేసిందో బయటపెట్టారు. ఆన్నతాధికారులు అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.అనేక మంది తమ పూర్వీకులనుంచి వచ్చిన అస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అయ్యాయో మొర పెట్టుకున్నారు. వేలాది ఎకరాలు కబ్జాకు గురి అయినట్లు వెల్లడై యావత్తు రాష్ట్రం ఆశ్చర్యపోయింది. ఆ క్రమంలో పెద్దిరెడ్డి అనుచరులు మాధవ రెడ్డి, తుకారం లాంటి వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా, మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి లాంటి వారిపై కేసులు నమోదు అయ్యాయి. తర్వాత కేసు సిఐడికి బదిలీ అయ్యింది. సిఐడి సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అయిన గౌతమ్ తేజాను అరెస్ట్ చేసింది. తర్వాత అరెస్టులు లేవు, కేసు విచారణ ఎంత వరకు వచ్చిందో తెలియదు. కబ్జాలకు పాల్పడిన వారు మాత్ర ఆ స్థలాలు, భూములను ఏంజాయ్ చేస్తున్నారు. దానికి తోడు బాధితులు బయటకు వచ్చి చెప్పినందుకు వారిపై వేసీపీ కేడర్ కేసులు పెడుతోందంట.వాటితో పాటు తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా నకిలీ ఏపిక్ కార్డుల కేసు.. చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, తుమ్మలగుంట చెరువు అక్రమించి ఏకంగా స్టేడియం నిర్మాణం, తిరుపతి నగర పాలక సంస్థ ఇష్యూ చేసిన టిడిఅర్ బాండ్స్ ఇష్యూ ,ఎన్నికల సందర్భంగా రేణిగుంట సమీపంలో గొడౌన్ లో సీజ్ చేయబడ్డ ఎన్నికల సామాగ్రి కేసు, చంద్రబాబుపై అంగల్ల వద్ద దాడి కేసు, కుప్పం రెస్కోలో అక్రమ నియామకాలు, చెరువు ఆక్రమణలు ఇలా చెప్పుకుంటే పోతే వైసీపీ శ్రేణులపై పలు కేసులు నమోదయ్యాయి. వాటికి సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో చెప్పుకో దగ్గ అరెస్టు లు కాదు కదా.. కనీసం కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కనీసం కేసులు కూడా పెట్టలేదని కూటమి క్యాడర్ మండి పడుతోంది.అయితే తాజా అటవీ భూములను మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆక్రమణల పర్వం వెలుగులోకి రావడంతో దీనిని సీరియస్ గా తీసుకున్నామని చెప్పడానికి సీఎం, డిప్యూటీ సీఎం విచారణకు అదేశించారు, కలెక్టర్, ఎస్పీలను కూడా విచారణ కమిటీలో సభ్యులుగా చేర్చారు. అయితే దీనిపై పెద్దిరెడ్డి మాత్రం చాల వ్యంగంగా మాట్లాడారు. మీరు ఏం చేయలేరు..అరంభంలో చూపించే హడావుడి విచారణలో ఉండదు కదా అన్నట్లు అయన వ్యంగాస్త్రాలు విసిరారు. దాంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎంలను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేసారు. మొత్తం మీద ఆయన ప్రభుత్వం ఏమీ చేయలేదన్నట్లు మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.అనేక అరోపణలకు కళ్ళేదుటే సాక్ష్యాలు కనిపిస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుపోలేక పోతుంది? అధికారులు వీరికి సహాకరించడం లేదా? మరెందుకు కేసుల విచారణలన్నీ నత్త నడకన నడుస్తున్నాయి? గత ప్రభుత్వం సీఐడీని చాలా సమర్ధంగా పార్టీ కోసం వాడుకుంది. కొన్ని సామాజిక వర్గాల వారికి కనీసం సీఐడీలో పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఏపీ డిజిపి చేసిన బదిలీలలో వైసీపీని భుజాన మోసిన కీలక అధికారులకు సిఐడిలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. సిఐడి తో పాటు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక అధికారులు ముందుగానే తమ మాజీ బాస్ లకు సమాచారం అందచేస్తున్నారంట. అదే విషయాన్ని వైసీపీ నేతలకు చేరవేస్తూ అలెర్ట్ చేస్తున్నారంట.పరిపాలనాధక్షుడు అన్న పేరు తెచ్చుకున్న చంద్రబాబు పోలీసు శాఖ విషయంలో కఠినంగా వ్యవహారించకపోవడంతో ఈ విధంగా విచారణలు నత్తనడకన నడుస్తున్నాయని.. దాంతో ప్రత్యర్థులు మీరేం చేయలేరని ఎదురు దాడి చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వైసీపీ హయాంలో చిత్తూరు జిల్లాలో అనేక దందాలు నడిచినప్పటికి చర్యలు తీసుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటంలేదంట.

# కులగణన సర్వేలో పాల్గొనని రాజకీయ ప్రముఖులు వీరే



హైదరాబాద్ : సామాజిక కులగణన సర్వేలో అనేక మంది ప్రముఖులు పాల్గొనలేదని అసెంబ్లీలో తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. అసెంబ్లీలో నేడు జరిగిన కులగణన సర్వేపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో పేర్లతో సహా సభ ముందు పెట్టారు . బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే "నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరి సమాచారం ఇవ్వలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదికలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. తాము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. 1930 నుంచి ప్రతీ పది సంవత్సరాలకు జనాభా లెక్కలు చేశారని తెలిపారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత స్వీకరించాక ఈరోజు వరకు జనాభా లెక్కలు చేయడం లేదని అన్నారు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీ ఇష్టం లేని కారణంగా జనాభా లెక్కలు చేయడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చాక 70 సంవత్సరాలు కొనసాగిన జనాభా లెక్కల ప్రక్రియ మోదీ ప్రధాని అయ్యాక ఎందుకు జరగడం లేదని నిలదీశారు. 2024లో చేపట్టిన ఈ లెక్కలే.. అధికారిక లెక్కలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజాప్రతినిధులుగా ఉండే పక్కదారి పట్టించి% వివరాలు ఇవ్వకుండా సభలో తప్పుడు లెక్కలు చూపుతున్నారని మండిపడ్డారు. సర్వేలో పాల్గొనని ఎమ్మెల్యేలు సర్వేలో పాల్గొని వివరాలు ఇవ్వాలన్నారు. ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఇప్పటికైనా బలహీన వర్గాల కోసం పనిచేద్దామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# జగన్ కోసం మళ్లీ రంగంలోకి ఐప్యాక్ టీమ్..!




అమరావతి,ఐప్యాక్.. దేశంలో పేరున్న పొలిటికల్ కన్సల్టెన్సీ టీమ్. గతంలో ఐప్యాక్ చాలా పార్టీలకు, చాలా రాష్ట్రాల్లో పని చేసింది. 2019, 2024 ఎన్నికల్లో వైసీపీ తరఫున జగన్ కోసం ఏపీలో గ్రౌండ్ వర్క్ చేసింది. ఆ ప్రాసెస్‌లో 2019లో వైసీపీ ఘనవిజయం సాధించింది. కానీ..2024లో మాత్రం ఘోరంగా ఓడిపోయింది. వైసీపీ గెలిచినప్పుడు క్రెడిట్ ఐప్యాక్‌కు ఎంత వచ్చిందో తెలియదు కానీ..మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓడిపోనప్పుడు మాత్రం ఫ్యాన్ పార్టీ నేతలు, జగన్ అభిమానులు అంతా ఐప్యాక్ టార్గెట్‌గా విమర్శలు చేశారు.ఐప్యాక్ కారణంగానే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి ఎన్ని కారణాలు ఉన్నా..ఎక్కువ వేళ్లు మాత్రం పొలిటికల్ కన్సల్టెన్సీ ఐప్యాక్ వైపే చూపించాయి. కొందరు వైసీపీ నేతలు అయితే మీడియా ముందే ఐప్యాక్‌పై విమర్శలు చేశారు. ఐప్యాక్‌ను తీసుకొచ్చి తమ నెత్తిమీద పెట్టారంటూ బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఐప్యాక్ టీమ్ సలహాలు, సూచనల ఆధారంగానే ముందుకెళ్లాలని..ఐప్యాక్ సర్వేలో పాజిటివ్ రిపోర్ట్ రాకపోతే టికెట్ ఇవ్వబోమన్న జగన్ మాటలు కొందరు లీడర్లకు ఏ మాత్రం నచ్చలేదు. టికెట్ల మార్పునకు కూడా ఐప్యాక్ టీమే కారణమని ఇప్పటికి రగిలిపోతున్నారు నేతలు. ఈ నేపథ్యంలో జగన్ కోసం ఐప్యాక్ మళ్లీ పనిచేయబోతోందనే వార్త హాట్ టాపిక్‌గా మారింది.

వైసీపీ ఓడిపోయిన తర్వాత ఐప్యాక్ టీమ్ సైలెంట్


గత ఏడాది మే నెలలో ఎన్నికలు అయిపోయాయి. జూన్ నెలలో ఫలితాలు వచ్చాయి. వైసీపీ ఓడిపోయిన తర్వాత ఐప్యాక్ టీమ్ సైలెంట్ అయ్యింది. కానీ లేటెస్ట్‌గా పొలిటికల్ సర్కిల్స్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. ఐప్యాక్ టీమ్ మళ్లీ జగన్ కోసం ఏపీలో పని చేయబోతోందని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత ఓ మాజీ మంత్రి మీడియా ముందుకు వచ్చి..తమ పార్టీ ఓటమికి ఐప్యాక్ టీమ్ కారణమని ఆరోపించారు. ఆయనే కాదు..చాలామంది నేతలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సిచ్యువేషన్‌లో ఐప్యాక్ మళ్లీ రీఎంట్రీ ఇవ్వబోతుందన్న టాక్..అటు వైసీపీలోనే కాదు..ఇటు ఏపీ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారిందట.ఈ నెలాఖరు లేదా..మార్చి ఫస్ట్ వీక్ నుంచి ఐప్యాక్ వైసీపీ కోసం మళ్లీ ఫుల్ ఫ్లెడ్జ్‌గా యాక్టివిటీ మొదలు పెట్టనుందట. అయితే ఎన్నికల ముందు పనిచేసిన మాదిరిగా కాకుండా.. కేవలం కూటమి ప్రభుత్వం వైఫల్యాలను మాత్రమే గుర్తించి.. దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఐప్యాక్ పనిచేయొచ్చని అంటున్నారు. గతంలో లాగా నియోజకవర్గానికి నలుగురైదుగురు టీమ్‌ను పెట్టి కాకుండా..ఉమ్మడి జిల్లాకు ఇద్దరు ప్రతినిధుల చొప్పున నియమించి..వారి ద్వారా యాక్టివిటీ నడిపించేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నారట.ఈ సారి వైసీపీకి పనిచేయబోయే ఐప్యాక్ టీమ్‌కు శశి రాజ్ ఇంచార్జ్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంత గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేసిందట ఐప్యాక్ టీమ్. ఢిల్లీ ఎన్నికలు అయిపోగానే పూర్తిస్థాయిలో పని మొదలు పెట్టనున్నారట.అయితే మెజార్టీ వైసీపీ నేతలు ఐప్యాక్ టీమ్‌ను వ్యతిరేకిస్తున్నప్పటికీ..జగన్ మాత్రం ఐప్యాక్ సేవలను వాడుకుని మళ్లీ అధికారంలోకి రావాలనే ఆలోచనతో ఉన్నారట. 2019, 2024 ఎన్నికలప్పుడు ఐప్యాక్ డిజైన్ చేసిన క్యాంపెయిన్లు జగన్‌కు నచ్చినట్టు కొందరు వైసీపీ నేతలు చెబుతున్నారు. ముఖ్యంగా.. జనం కోసం జగన్..జగన్ కోసం జనం లాంటి స్లోగన్స్..జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష..వై ఏపీ నీడ్స్ జగన్, సిద్ధం, మేమంతా సిద్ధం వంటి క్యాంపెయిన్లు డిజైన్ చేయడంలో ఐప్యాక్ కీలక పాత్ర పోషించినట్టు వైసీపీ నేతలు చెబుతున్నారు.

ఐప్యాక్ టీమ్ ద్వారా ఫీడ్ బ్యాక్?

కూటమి సర్కార్ ఇచ్చిన హామీల అమలు ఆలస్యమవుతుండటంతో పాటు, గ్రౌండ్ లెవల్‌లో కూటమి నేతల మధ్య ఉన్న గ్యాప్‌ను క్యాచ్ చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. పార్టీని వీడిన, దూరంగా ఉంటున్న నేతల నియోజకవర్గాల్లో ఎవరిని ఇంచార్జ్‌లుగా నియమిస్తే బాగుంటుందో కూడా ఐప్యాక్ టీమ్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారట. వైసీపీ ఇంకా డ్యామేజ్ కాకుండా..కూటమి మీద వ్యతిరేకత క్రియేట్ చేసేలా ఐప్యాక్ టీమ్‌ను మళ్లీ రంగంలోకి దింపి క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకోవాలని జగన్ భావిస్తున్నారట.అదే సమయంలో..కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై క్యాంపెయిన్లు రన్ చేయాలంటే పొలిటికల్ కన్సల్టెన్సీ సపోర్ట్ కావాలని జగన్ ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. 2024లో ఎన్నికల పోలింగ్ ముగిశాక..వైసీపీ ఓడిపోతుందని అన్ని సర్వేలు చెప్పినా..పబ్లిక్ మూడ్ అలాగే కనిపించినా.. విజయవాడలోని ఐప్యాక్ ఆఫీస్‌కు వెళ్లి టీమ్‌తో ముచ్చటించారు జగన్.వైసీపీనే తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాదు 2014లో గెలుపునకు ఐప్యాక్ ఉపయోగపడలేదన్న టాక్‌ను కూడా కొట్టిపారేశారు జగన్. అంటే ఐప్యాక్ టీమ్ మీద జగన్ ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే కొంతమంది వైసీపీ నేతలు మాత్రం ఐప్యాక్ నుంచి బయటపడకపోతే కష్టమని తేల్చి చెప్తున్నారు. జగన్ నమ్మకమే తిరిగి నిలబెడుతుందా.? లేక ఐప్యాక్‌ను వ్యతిరేకిస్తున్న నేతల మాటే నిజం కాబోతుందా అనేది వేచి చూడాలి మరి.

# స్వపక్షంలో విపక్షం.. కేతిరెడ్డి కథేంటి.. వైసీపీ డైలమా..?

అమరావతి,ఆయన వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే. మరి ఆయన కర్తవ్యం ఏంటి? పార్టీ తరఫున వాయిస్ వినిపించాలి కదా! కానీ.. ఆయన స్వపక్షంలో విపక్షం అన్నట్టుగా కామెంట్లు చేస్తున్నారు. అది కూడా పార్టీ అధినేత ఊళ్లో లేని సమయంలో నోరు చేసుకుంటున్నారు. దీంతో సదరునేత పరిస్థితి ఏంటో తేల్చాలని.. అనంతపురం వైసీపీ నాయకులు కోరుతున్నారు. ఆయనే.. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో కార్యక్రమాలు నిర్వహించి.. ప్రజల్లోకి వెళ్లారు.ఈ కార్యక్రమాల ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగా అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కేతిరెడ్డి ఓడిపోయారు. వైసీపీ వ్యతిరేక పవనాలు కావొచ్చు.. కూటమి అనుకూల హవా కావొచ్చు. అందరితోపాటు కేతిరెడ్డి కూడా పరాజయం పాలయ్యారు. కానీ, ఆయన తరచుగా వైసీపీ అధినేతను కార్నర్ చేస్తున్నారు. ఇదే సమయంలో కూటమి పార్టీల అధినేతలను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. అది కూడా పార్టీ అధినేత జగన్ లండన్‌లో ఉన్నప్పుడు.. లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు రెచ్చిపోతున్నారన్న ది వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణ.ఇటీవల కూడా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని వ్యాఖ్యానించారు. ఇక, వైసీపీ అలా చేసి ఉంటే బాగుండేది. ఇలా చేయకుండా ఉంటే కూడా బాగుండేదని చెప్పుకొచ్చారు. వలంటీర్ వ్యవస్థపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఈ పరిణామాలు.. పార్టీకి మేలు చేయకపో గా.. మరింత డైల్యూట్ చేస్తున్నాయన్నది అనంతపురం నాయకుల ఆవేదన. ఈ నేపథ్యంలో కేతిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని.. మాజీ



మంత్రి శంకరనారాయణ వంటివారు వ్యాఖ్యానించారు.కానీ, ఇప్పుడున్న పరిస్థితిలో పార్టీ పరంగా ఎవరిపైనా చర్యలు తీసుకునే అవకాశం లేదు. ఎలాంటి చర్యలు లేకుండానే చాలా మంది నాయకులు పార్టీ మారుతున్నారు. ఇప్పుడు చర్యలు తీసుకుంటే.. మరింతగా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి వేచి చూడడమే సరైన చర్య అని తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అయితే.. ఎవరైనా సరే.. పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని.. ప్రస్తుతం పార్టీ ఇబ్బందుల్లో ఉందని వారు అంగీకరిస్తున్నారు. మరి కేతిరెడ్డి వ్యూహం ఏంటో.. ఆయన ఏం చేయాలని అనుకుంటున్నారో.. తేలాలంటే.. త్వరలోనే తేలనుందని మరో ప్రచారం జరుగుతోంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com